

నేడు సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

సిపిఎం జిల్లా విస్తతస్థాయి సమావేశం 25వ తేదీ ఆదివారం ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.నాగరాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విస్తత స్థాయి సమావేశానికి సిపిఎం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్, వి.వెంకటేశ్వర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర, అఖిలభారత మహాసభల నివేదికలపై, తక్షణం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో చేపట్టే ప్రజా సమస్యలపై చర్చించి, పోరాటాలకు పిలుపునిస్తామని పేర్కొన్నారు.

సూక్ష్మ పరిశ్రమలను.. బలోపేతం చేస్తాం..!

ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండాలి

సిఐఐ ఎంటర్ప్రెన్యూర్ ప్రోగ్రాంలో మంత్రి కొండపల్లి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు తగ్గట్టుగా ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్త ఉండాలన్న లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల స్థాపనతో ఆయా ప్రాంతాల్లో ఉద్యోగాల కల్పన, సమగ్రాభివద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ఎన్నారై, ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం తిరుపతి నగర పరిధిలోని ఓ ప్రైవేటు హోటల్లో సిఐఐ సెల్ ఆంధ్రప్రదేశ్ ఎంటర్ ప్రెన్యూవర్ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు తిరుపతి జిల్లా పరిధిలోని ఎంఎస్ఎంఈ ప్రతినిధులకు వ్యాపార శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సిఐఐ సౌజన్యంతో రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో స్థాపించి నెట్వర్కింగ్ బిజినెస్ ద్వారా తక్కువ ధరలకే మంచి వస్తువులను వినియోగదారులకు అందించేలా ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 120 నియోజకవర్గాలలో ఇండస్ట్రియల్ పార్కులను రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధి చేయాలని సంకల్పించిందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యంగా ఒక ఎంఎస్ఎంఇ స్థాపించడానికి ముందుకు వస్తె 20 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి సమకూర్చడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. అంతే కాకుండా తిరుపతి జిల్లాలో ఏరోస్పేస్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావడానికి ముఖ్యమంత్రి సంకల్పించారన్నారు. ఎంఎస్ఎంఇ విభాగం ద్వారా క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాములు నిర్వహిస్తూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను పరిశ్రమల ఏర్పాటుకై తగిన ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం వైపు నుండి అందించనున్నామన్నారు. నూతన ఆలోచనలు కలిగిన వారికి ప్రాధాన్యతను కల్పిస్తూ, పారిశ్రామికంగా ఎదగడానికి తగిన సహకారాన్ని అందిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో నాలుగు క్లస్టర్లుగా కొన్ని విభాగాలకు సంబంధించిన వస్తు వినియోగ సేవలను ఎంఎస్ఎంఇల ద్వారా అందించబడుతున్నాయన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకం ద్వారా దాదాపు పదివేల మందికి శిక్షణ ఇచ్చామని, 21 కోట్ల రుణాలు ఇందుకుగాను మంజూరు చేశామన్నారు. కొత్తగా పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వం నుండి ఇన్సెంటివ్ లభిస్తుందని, విద్యుత్ వినియోగంలో రాయితీలు కలిగిస్తామన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా నిర్దేశించిన లక్ష్యంగా వార్షిక రాష్ట్ర ఆర్థిక వద్ధిరేటు 15 శాతం కంటే ఎక్కువగా కొనసాగడానికి, 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థను సాధించడానికి ముఖ్యమంత్రి సమగ్ర ప్రణాళికను తీసుకొచ్చారన్నారు. తిరుపతి జిల్లాలో పెద్ద పరిశ్రమల కంటే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు 2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి వోల్వో గ్రూప్ ట్రస్ట్ మద్దతు తెలుపుతూ తగిన సహాయ సహకారాలు అందివ్వడం పట్ల సిఐఐ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న ఎంఎస్ఎంఈ ప్రతినిధులకు మంత్రి, కలెక్టర్ ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిఐఐ తిరుపతి ఎంటర్ ప్రెన్యూవర్ డెవలప్మెంట్ ఫోరం చైర్మన్ జగన్నాథ్ అనిరుద్, వైస్ చైర్మన్ నరేంద్ర కుమార్, మాజీ సీఐఐ అధ్యక్షులు విజయ్ నాయుడు గల్లా, రాజేంద్రన్, శ్రీనివాస్ సతీష్, శివేక్, చందన్ పాల్గొన్నారు.

ముఖాముఖిలో మంత్రికి ఫిర్యాదు....

ఎంఎస్ఎంఈల శిక్షణా కార్యక్రమం ముగింపులో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతమంది మంచి సంకల్పంతో ఏర్పాటు చేసిన సూక్ష్మ, చిన్న, మధ్యతరగ పరిశ్రమల నిర్వహణకు విద్యుత్తు అంతరాయాలు ఏర్పడుతున్నాయని, కనీసం సబ్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయలేదని ఓ పారిశ్రామికవేత్త మంత్రి దష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఇదివరకే జిల్లా కలెక్టర్ కు సమస్య వివరించామని, త్వరలోనే ఈ సమస్యను అధిగమించి నిరంతరాయ విద్యుత్తు సరఫరాను అందిస్తామన్నారు.

నేడు 'నారావారి' గృహప్రవేశం

చంద్రబాబు కుటుంబ సభ్యులు హాజరు
కుప్పంలో భారీ బందోబస్తు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పంలో తన సొంతింటి కల నెరవేర్చుకోనున్నారు. పలమనేరు రోడ్డులోని శాంతిపురం మండలం శివపురం వద్ద మూడేళ్ల క్రితం సొంతింటి నిర్మాణం చేపట్టారు. ఇంటి నిర్మాణాన్ని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి దగ్గరుండి చూసుకునేవారు. ముఖ్యంగా భద్రత దృష్ట్యా నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు గృహప్రవేశ కార్యక్రమానికి నారా చంద్రబాబు కుటుంబ సమేతంగా భార్య, కొడుకు, కోడలు, మనవడుతో హాజరుకానున్నారు. అదేరోజు రాత్రి సొంతింట్లోనే బస చేసి సోమవారం ఉదయం 9.50 గంటలకు బయల్దేరి 10.20కి బెంగుళూరు చేరుకుని 11.15 గంటలకు గన్నవరం ఎయిర్పోర్టుకు బయల్దేరి వెళతారు. శనివారం రాత్రి 11.30 గంటలకు చంద్రబాబు చేరుకున్నారు. రాత్రి 8 గంటలకే సతీమణి నారా భువనేశ్వరి, కొడుకు లోకేష్, కోడలు బ్రహ్మణి, మనవడు దేవాన్ష్ ఆర్ అండ్ బి అతిథిగృహానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి గృహప్రవేశం సందర్భంగా కలెక్టర్ సుమిత్కుమార్,. ఎస్పి మణికంఠ చందోలు భారీ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. 'నారావారి గృహప్రవేశం పేరుతో ముద్రించిన ఆహ్వాన పత్రికను కార్యకర్తలు గుడిపల్లి, కుప్పం, శాంతిపురం, రామకుప్పం మండలాల్లో నియోజకవర్గం మొత్తం అందజేశారు. అందరూ హాజరుకావాలని సిఎం స్వయంగా ఆహ్వానించారని తెలుస్తోంది.



శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేస్తాం : ఈవో

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడిలో శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను టిటిడి ఈవో జె. శ్యామల రావు ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో శనివారం 14 దేశాలకు చెందిన వివిధ రంగాల ఎన్.ఆర్.ఐ నిపుణులతో వర్చువల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి భక్తులకు స్వచ్ఛందంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పలు రాష్ట్రాలనుంచి శ్రీవారి సేవకులు తిరుమలకు వచ్చి చక్కటి సేవలు అందిస్తున్నారని, త్వరలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలలో నిపుణులైన ఎన్.ఆర్.ఐలు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు .టిటిడిలోని వివిధ విభాగాలలో దేశవ్యాప్తంగా శ్రీవారి సేవకులు అందిస్తున్నారని, వారి సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే అమెరికా తదితర దేశాలలో శ్రీనివాస కల్యాణాలు విరివిగా నిర్వహించేందుకు వారు సహకరిస్తున్నారని ,తాజాగా శ్రీవారి సేవలో తీసుకువస్తున్న సంస్కరణల మూలంగా వైద్యం, ఐటీ, ఇంజనీరింగ్, ప్లానింగ్, వాటర్ మేనేజ్మెంట్ , ఫుడ్ టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, టౌన్ ప్లానింగ్ తదితర విభాగాలలో సేవలు అందించేందుకు ఎన్.ఆర్.ఐలు ముందుకు వస్తున్నారన్నారు. ఎన్.ఆర్.ఐల నైపుణ్యం ఆధారంగా వారి సేవలను టిటిడిలో అమలు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు .వైద్య రంగానికి చెందిన వివిధ విభాగాల వైద్యులతో పాటు వివిధ రంగాల నిపుణులు సేవలు అందించేందుకు ముందుకు వచ్చారని ఈవో తెలిపారు.

త్వరలోనే టిటిడి నేత్రదాన ట్రస్టు ఏర్పాటు

టిటిడిలో మరింత పారదర్శకంగా సాంకేతిక సేవలను అమలు చేయనున్నట్లు ఈవో జె.శ్యామలరావు వెల్లడించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్లో శనివారం జేఈవో వెంకన్నచౌదరితో కలిసి డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 35 మంది భక్తులు అడిగిన పలు ప్రశ్నలకు ఈవో సమాధానమిచ్చారు. శ్రీవారి భక్తులకు టిటిడి అందిస్తున్న సౌకర్యాలు, చేపట్టిన సంస్కరణలను పలువురు భక్తులు అభినందించారు. త్వరలో టిటిడి నేత్రదాన ట్రస్టు ఏర్పాటుపై అరవింద్ కంటి ఆస్పత్రితో చర్చలు జరుపుతున్నామని కావలి నుంచి ఓ భక్తుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈవో వెల్లడించారు.

రూ.10 లక్షలు విరాళం

బెంగళూరుకు చెందిన అలెన్ కోచింగ్ ఇనిస్టిట్యూట్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్ టిటిడి శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు విరాళాన్ని శనివారం అందించారు. ఈ విరాళానికి చెందిన డిడిని తిరుమల అన్నమయ్య భవన్ లోని సమావేశ మందిరంలో అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి దాత అందజేశారు.

పక్కాగా 'సివిల్ సర్వీసెస్ ప్రిలిమనరీ' ఏర్పాట్లు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేది ఆదివారం నగరంలోని 13 కేంద్రాల్లో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్లో జరుగుతాయని అన్నారు. ఉదయం 9.30 నుండి 11.30 వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 4.30 వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. అభ్యర్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా సంతోషంగా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు ఉండాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్ ఉన్నారు.

పటిష్టమైన భద్రత : ఎస్పి

తిరుపతి సిటి : ఆదివారం జరగనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 13 సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. 5261 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఎగ్జామ్ సెంటర్ల కు సమీపంలో ఉన్న ఇంటర్నెట్, జిరాక్స్ షాపులను మూసివేయాలని ఆదేశించారు. నిరంతరం డిఎస్పి స్థాయి అధికారి పర్యవేక్షిస్తారు.

సమాజ అవసరాన్ని తీర్చేదే సాహిత్యం

ప్రజాశక్తి -రామచంద్రపురం(తిరుపతి రూరల్)

కాలానుగుణంగా సమాజానికి ఏమి అవసరమో దాన్ని సాహిత్యం తీర్చుతుందని కథ ,నవల, నాటక రచయిత డాక్టర్ వి ఆర్ రాసాని అన్నారు. శనివారం తిరుపతిలోని స్థానిక యూత్ హాస్టల్లో అనంతపురం జిల్లా వాసి డాక్టర్ బి నాగ శేషు రచించిన 'ఏకుదారం' పుస్తకావిష్కరణ జరిగింది. ప్రాచ్య పరిశోధన సంస్థ డైరెక్టర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు పుస్తకావిష్కరణ చేశారు. తొలి ప్రతిని రచయిత ఆర్ . సి.కష్ణస్వామి రాజు అందుకున్నారు. సభకు ఈ తరం కవిత వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాసాని మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో బీరప్ప గురించి ఎవరికి తెలియదని చెప్పారు.

పుస్తక ఆవిష్కరణ కర్త ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నవలలో రచయిత నాడి స్పందన ఆద్యంతం కనిపిస్తోందని తెలిపారు. ఆత్మీయ అతిథి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై.సుభాషిని మాట్లాడుతూ కులవత్తిదారులు ప్రపంచీకరణలో కొట్టుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో ఆత్మీయ అతిథి బొమ్మిశెట్టి రమేష్ మాట్లాడుతూ జీవితంలో కష్టాలు ఎదురైనప్పుడు ఆత్మ పరివర్తన ,ఆత్మహత్య అను రెండు మార్గాలు ఉంటాయని వాటిలో రచయిత ఆత్మ పరివర్తన దిశగా వెళ్లి అత్యద్భుతంగా అభివద్ధి చెందారని వివరించారు. పీలేరు డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కే.శ్రీనివాసులు రెడ్డి పుస్తక సమీక్ష చేస్తూ స్థలం, కాలం, చలనం గురించి ఈ నవలలో స్పష్టంగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రచయితలు ఆకుల మల్లేశ్వరరావు, పేరూరు బాలసుబ్రమణ్యం, మారిశెట్టి గోవిందు, డాక్టర్ యువశ్రీ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పెన్షన్లు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పార్టీలకతీతంగా పెన్షన్ లబ్ధిదారులను ఎంపిక చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అధికారులకు సూచించారు. పెన్షన్ల ప్రక్రియ జగన్ ప్రభుత్వంలోలా కాకుండా రాజకీయాలకతీతంగా పారదర్శకంగా సాగాలని స్పష్టం చేశారు. స్థానిక పీఆర్ అతిథిగహంలో శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. పలు సమస్యలకు అప్పటికప్పుడే పరిష్కారం చూపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం రేషన్ కార్డుల ప్రక్రియ సాగుతున్న నేపథ్యంలో అర్హులందరికీ కార్డులు అందేలా చూడాలన్నారు. నిబంధనలను సరళతరం చేసి మార్పులు, చేర్పులు, కొత్త కార్డులకు అవకాశం కల్పించాలని ఆదేశించారు. పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ప్రతిభా పోటీల్లో ఎస్వీయూ విద్యార్థికి మొదటి స్థానం

ప్రజాశక్తి - క్యాంపస్

అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో జీవ వైవిధ్యం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మదనపల్లిలోని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో బీఎస్సీ బయోటెక్నాలజీ రెండవ సంవత్సర విద్యార్థిని గుణ విజయ మొదటి స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయి పోటీల్లో పద్మావతి డిగ్రీ కళాశాల బీఎస్సీ జువాలజీ రెండవ సంవత్సర విద్యార్థిని దీప్తి మొదటి స్థానం పొందారు. ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి – గ్రీన్ క్రాప్ సంయుక్తంగా ఈ పోటీలు చేపట్టాయి. ఇందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులు గుణ విజయ, దీప్తిని ఎస్వీయూ ఇంచార్జ్ వీసీ సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, కల్చరల్ కో– ఆర్డినేటర్ వివేక్ చౌదరి అభినందించారు. రాష్ట్రస్థాయి ప్రతిభా పోటీల్లో యూనివర్సిటీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవడం అభినందనీయమని అన్నారు.



ట్రైబ్స్ స్టేట్ అడ్వైజర్ కౌన్సిల్ మెంబర్గా సుబ్బయ్య

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఏపీ గిరిజన అడ్వైజర్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా శ్రీకాళహస్తికి చెందిన టీడీపీ ఎస్టీ సెల్ నాయకుడు యం.సుబ్బయ్యను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సుబ్బయ్యను శనివారం ఘనంగా సత్కరించారు. యానాదుల అభివద్ధికి తన వంతు కషి చేయాలని సూచించారు. పార్టీ తరఫున సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

తుడా అభివృద్ధి కలిసి చేద్దాం : చైర్మన్



ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి పట్టణాభివృద్ధి(తుడా)కి కలసికట్టుగా సమన్వయంతో పనిచేద్దామని తుడా చైర్మన్ సి.దివాకర్రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధ్యక్షతన అన్ని విభాగాల అధికారులతో పరిచయ సమావేశం నిర్వహించారు. తుడా పరిధిలో అభివృద్ధి పనులు, ఆయా విభాగాల అధికారుల విధులు తదితరాలను ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తుడా పరిధిలోని అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని అభివృద్ధికి సహకరించాలని అన్నారు. తుడా పరిధిలో జరిగే అన్ని అభివృద్ధి పనులు, లే అవుట్ల ఏర్పాటు పారదర్శకంగా జరిగేలా అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని అన్నారు. తుడా నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. తుడా లో జరుగుతున్న అభివృద్ధి ఇతర సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అందరూ పనిచేయాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న లే అవుట్లలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బందికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అందరూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో సెక్రెటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్ కష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవికుమారి, ఉద్యానవన శాఖాధికారి మాలతి పాల్గొన్నారు.

కార్యకర్తలను గౌరవించడం టిడిపికే సాధ్యం

శ్రమించిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి గౌరవించడం టిడిపికే సాధ్యమని అందులో భాగంగా డాలర్స్ దివాకర్ రెడ్డికి తుడా చైర్మన్ పదవితో పాటు టిటిడి బోర్డు ఎక్స్ అఫీషియో

పదవి లభించిందని మాజీ ఎమ్మెల్యే, ఏపీ నూతన గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ ఎం సుగుణమ్మ వెల్లడించారు. ఈ మేరకు ఆమె తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి స్వగహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆమె ఘనంగా సత్కరించి దేశంలోనే తుడాను నెంబర్ వన్ స్థానంలో నిలిచేలా దివాకర్ రెడ్డి కషి చేస్తాడనే నమ్మకం ఉందని కొనియాడారు. అనంతరం టిడిపి స్థానిక నాయకులు బుల్లెట్ రమణ, మునిశేఖర్ తుడా చైర్మన్ డాక్టర్ దివాకర్ రెడ్డిని దుశ్శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు

ఉన్నత విద్యాసంస్థల్లోనూ 'కుల క్రూరత్వం'

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రజాస్వామ్య దేశంలో...లౌకికవాద రాజ్యంలో...ప్రపంచ దేశాలకే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని మనదేశం అనుసరిస్తోంది. అయితే బూర్జువా రాజకీయ నాయకులు స్వార్ధ ప్రేరేపణలతో యువతలో విద్వేషాలు వికృత రూపం దాల్చుతున్నాయి. కుల, మత విద్వేషాలు మరింత విశృంఖలంలో విజృంభిస్తున్నాయి. అందుకు ఇటీవల ఆధ్యాత్మిక, విద్యాకేంద్రమైన తిరుపతిలో ఓ దళిత యువకుడు జేమ్స్పై జరిగిన అవమానకర దాడి నిదర్శనం.

నెల్లూరు జిల్లాకు చెందిన జేమ్స్ దళితుడైన ఓ వ్యవసాయ కూలీ కుమారుడు. ఉన్నత చదువులకై తిరుపతి సమీపంలోని పేరొందిన ఓ ప్రయివేట్ కళాశాలలో బిటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. అదే కళాశాలలో పెత్తందారీ కులానికి చెందిన యశ్వంత్ అనే యువకుడు బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. జేమ్స్ దళితుడు కావడంతో సీనియర్ అయినా అతన్ని తరచూ యశ్వంత్ కులంపేరుతో హేళన చేసేవాడు. అంబేద్కర్ నా కొడకా అంటూ తిట్టేవాడు. యశ్వంత్ తీరు తట్టుకోలేక ఓ రోజు అతన్ని మందలించాడు జేమ్స్. దీంతో కక్ష పెంచుకున్న యశ్వంత్ కరకంబాడి రోడ్డులోని ఓ కళాశాలలో జేమ్స్ మామయ్య రూమ్ వద్ద ఉంటే, స్నేహితులతో చెప్పి రోడ్డుపైకి రప్పించాడు. రోడ్డుపైకి వచ్చిన జేమ్స్ను కారులో ఎక్కించుకుని అతనితో పాటు మరో స్నేహితుడిపైనా కారులోనే దాడి చేసి, అరవకుండా వారి అండర్వేర్లను జేమ్స్ నోటిలో కుక్కి, హాకి స్టిక్లు, ఇనుపరాడ్లు, కర్రలతో తీవ్రంగా కొట్టారు. రౌడీషీటర్లు బ్లేడ్బ్యాచ్, రూపేష్లతో పాటు కార్తీక్లతో కలిసి అక్కడ నుంచి తిరుచానూరు

విద్యార్థి జేమ్స్పై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలంటూ ప్రజాసంఘాల వినతి (ఫైల్ఫొటో)

సమీపంలోని ఓ హోటల్ గదికి తీసుకెళ్లి ఒకటిన్నర రోజు అక్కడే బంధించి చిత్రహింసలు పెట్టారు. అతన్ని మూత్రం అతని వద్ద తాగించి, వీడియో చిత్రీకరించారు. జేమ్స్ను అందరి కాళ్లు పట్టుకోమని కొట్టి, ఆ చిత్రాన్ని కూడా వీడియో తీశారు. ఆ హోటల్ యజమానితో కలిసి ముఖంపై మూత్రంపోసి అవమానపరిచారు. ఎలాగోలా వారి నుంచి తప్పించుకున్న జేమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుని, తనకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయిస్తే, కాపాడాల్సిన పోలీసులు నిందితులకు వత్తాసు పలుకుతూ రాజీ చేసుకోవాలని సూచించడం శోచనీయం. రోజంతా స్టేషన్ వద్ద బాధితుడు నిరసన తెలియజేస్తే అసలు దోషుల పేర్లను తీసేస్తే కంప్లైంట్ తీసుకుంటామని సాక్షాత్తు పోలీసులే బెదిరంచడం గమనార్హం. బాధితుడు వీటికి లొంగక తనకు న్యాయం చేయకపోతే చావే శరణ్యమని భీష్మించడంతో, ఈ విషయం బయటకు పొక్కడంతో దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు, విద్యార్థి, మేధావి వర్గం నిరసనలు వ్యక్తం చేయడంతో విధిలేని పరిస్థితుల్లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంత జరుగుతున్నా ఇప్పటి వరకు అధికార కూటమి పార్టీలు కనీసం స్పందించలేదు. ధర్మోరక్షిత రక్షిత: అనే జననేత కనీసం స్పందించిన పాపానపోలేదు. స్థానిక ఎంఎల్ఏ సైతం బాధితుని పరామర్శించలేదు. జిల్లా కలెక్టర్ తెలిసి తెలియనట్లుగా నేటికీ వ్యవహరిస్తుండడంపై బాదితుడికి సరైన న్యాయం జరుగుతుందా అన్నది ప్రశ్నార్ధకంగా మారింది. మతతత్వ పార్టీ పాలనలోకి వచ్చాక ఇలాంటి దాడులు నిత్యకృత్యమయ్యాయి. ఎక్కడో ఉత్తర భారతదేశంలో జరిగేవి. ఇప్పుడు దక్షిణాదినే కాదు ఏకంగా అధ్యాత్మిక క్షేత్రంలోనూ ఇలాంటివి జరగడం పలువుర్ని విష్మయానికి గురిచేస్తోంది. అధికారం కోసం, తమ స్వార్ధం కోసం యువత మధ్యన చిచ్చుపెడుతున్న బూర్జువా రాజకీయ నాయకుల ధోరణి వల్ల యువతలో విద్వేషాలు పెట్రేగుతున్నాయి. ఇలాంటి వాటికి ఫుల్స్టాప్ పెట్టి, యువతను చైతన్యపరిచి, సమాజాభివృద్ధికి తోడ్పడేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని పలువురు మేధావులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కు ఘన సత్కారం

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దాము యాదవ్, శివ రాయల్ తదితరులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన దాము యాదవ్, శివ రాయల్‌లు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ధనంజయనాయుడు, మహిళా ప్రసన్న, హైమావతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీటి సదుపాయం

తాగు నీటి కూలర్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ మీజూరు చంద్రకళ

ప్రజాశక్తి - నాయుడుపేట: దాతల సహాయంతో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కోసం తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీజూరు చంద్రకళ శనివారం విలేకరులతో మాట్లాడుతూ దాతల సహాయం తీసుకుని 35 వేల రూపాయలతో తాగునీటి వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారి పేర్లు గోప్యంగా ఉంచాలని దాతలు కోరినట్లు తెలిపారు.

పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - ఏర్పేడు : బండారుపల్లి, రాజులపాలెం గిరిజన గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులతో ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల సమన్వయకర్త శిరీష శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లలు భావితరాలకు సమాజంలో అభివృద్ధి చెందాలంటే తల్లిదండ్రులు పిల్లలకు ఆరోగ్యకరమైన, సృజనాత్మకమైన, స్నేహపూర్వక మార్పును అన్ని స్థాయిలోనూ అందించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ఎదుర్కొనే అనేక సవాళ్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సిబ్బంది వెంకటేష్, మునిరత్నం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలం, ఎండి పుత్తూరు గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ కందాటి మోహన్ ప్రియ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల రక్షణ కమిటీ సభ్యులకు, సచివాలయ సిబ్బందికి బాల్యవివాహాల మీద బాల కార్మికుల చట్టాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భువనేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ మంజుల, ఏఎన్ఎం లలిత, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, బాలల సంఘం సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడికి సత్కారం

ప్రజాశక్తి -ఏర్పేడు : నూతనంగా ఎన్నికైన టిడిపి మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడుని మెరుగులపాలెం టిడిపి నాయకులు తమ స్వగ్రామంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగరాజు నాయుడు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ఏర్పేడు మండల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచు మస్తాన్ నాయుడు, మైలం దయాకర్ మొదల్లి, పులిపాటి చంద్రశేఖర్ నాయుడు, మంచు దినేష్ నాయుడు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

కుటుంబ కలహాలతో దంపతులు మృతి

మృతి చెందిన సురేష్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : భార్య ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకోగా, మనస్తాపానికి గురైన భర్త పురుగుల మందు తాగి తనువు చాలించిన విషాద ఘటన శ్రీకాళహస్తి పట్టణం, కైలాస నగర్‌లో శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు.. స్థానిక కైలాసగిరి కాలనీకి చెందిన సురేష్(30)కు, విశాఖకు చెందిన పద్మ(40) అనే వివాహితతో సామాజిక మాధ్యమం ద్వారా పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్త ప్రేమగా మారడంతో ఎనిమిది నెలల కిందట ఇద్దరూ వివాహం చేసుకున్నారు. అప్పటికే పద్మకు ఇద్దరు పెళ్లి కుమారులు ఉన్నారు, ప్రస్తుతం అతను విశాఖలో ఉంటున్నాడు. ఆతని తండ్రి వివరాలు తెలియాల్సిఉంది. వివాహం అనంతరం పద్మతో కలిసి సురేష్ కైలాస గిరి కాలనీలో కాపురం ఉంటున్నారు. ఈ క్రమంలో భార్యా, భర్తల మధ్య వివాదం కారణంగా పద్మ ఈ నెల 22వ తేదీన ఫ్యానుకు ఉరేసుకుని మృతి చెందింది. ఈ విషయాన్ని బయటకు పొక్కనీయని సురేష్ తాను కూడా మనస్తాపం చెంది శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. శనివారం వారుంటున్న ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న సురేష్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పద్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి సురేష్ కూడా మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

గాయాలపాలైన కళ్యాణి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: కుమారుడితో బైక్‌పై వెళుతున్న మహిళ మెడలో బంగారు చైన్ గుర్తు తెలియని వ్యక్తులు లాక్కెళ్లిన ఘటన శనివారం రాత్రి పుత్తూరులో చోటు చేసుకుంది. సిఐ సురేంద్రనాయుడు తెలిపిన వివరాల మేరకు, పుత్తూరు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సురభి మోటార్స్ పైపుల దుకాణం నిర్వహిస్తున్న ఆర్.కళ్యాణి (55) ప్రతిరోజు తిరుపతి నుండి వచ్చి దుకాణం నిర్వహిస్తోంది. యథావిధిగా శనివారం రాత్రి 7.30 గంటలకు దుకాణాన్ని మూసివేసి తన కుమారునితో ద్విచక్ర వాహనంపై తిరుపతికి బయలుదేరగా ఎం.యన్.ఎం పెట్రోల్ బంక్ పై ఓవర్ వద్ద వెళుతుండగా, గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెంబడిస్తూ వచ్చి, కళ్యాణి మెడలోని 4 తులాల చైన్ లాక్కెళ్లారు. ఈ పెనుగులాటలో ఆమెకు మెడ, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం ఆమెను ఆసుపత్రికి తరలించారు. సిఐ సురేంద్ర నాయుడు, ఎస్ఐ ఓబయ్యలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వ స్టేడియంలో త్వరలో ఓపెన్ జిమ్ ఏర్పాటు

జిమ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తదితరులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పరిశీలించారు. స్టేడియంలో జరుగుతున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేడియంలో పలు సమస్యలు తెలియజేశారని ఇప్పటికే దాతల సహకారంతో ఇండోర్ జిమ్ ఏర్పాటు చేశామని, స్టేడియం ప్రహరీ గోడను మరమ్మతులు చేయించామని తెలిపారు. హాస్పిటల్ డ్రైనేజీ నీరు గ్రౌండ్‌లోకి రాకుండా కలెక్టర్‌తో మాట్లాడి 17 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి, కాలువ నిర్మాణం ప్రారంభించడం జరిగిందన్నారు. పెన్వర్ కంపెనీ వారి సహకారంతో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నామని త్వరలో అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంటా మధు కృష్ణ, వేగూరు రాజేంద్ర, రవి, థామస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : జేఈఈ మెయిన్ (బి-అర్చ్) 2025 ఫలితాలలో తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని డిజియం కొండలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓపెన్ క్యాటగిరిలో ఎం.భానుచరణ్ రెడ్డి 54 (ఈడబ్ల్యూఎస్ -3), శశాంక్ రెడ్డి 58 (ఈడబ్ల్యూఎస్ -4), హిమేష్ రాఘవ చంద్ర 59(ఓబిసి-11), హుమా పాహిదా 67, విశాల్ చౌదరి 578, పునీత్ శేఖర్ రెడ్డి 873 వంటి అత్యుత్తమ ర్యాంకులతో పాటు మొదటి 1000లో 6, ఐదువేలలో 8, పదివేలలో 11 ర్యాంకులు ఒక్క ఓపెన్ కేటగిరీలోనే సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కోర్ డీన్ శ్రీనివాసరావు, డీన్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ సురేష్, ఐఐటి ఫ్యాకల్టీ విజయకుమార్, అభిషేక్, చిట్టిబాబు, దుర్గాప్రసాద్, ఎ.జి.యం గోపీచంద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థికి రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంకు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : పదోవ తరగతి పరీక్షలలో పునర్మూల్యాంకనతో తిరుపతి ఎంఆర్ పల్లి నారాయణ ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థిని జి.హృతి 600 మార్కులకు గాను 599 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి పదవ తరగతి ఫలితాలలో 2వ ర్యాంక్ సాధించినట్లు ఆ విద్యాసంస్థల డీజీఎం కొండల రావు తెలిపారు. స్థానిక నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో శనివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ తమ విద్యార్థి జి.హృతి 10వ తరగతి ఫలితాల్లో మొదట 596 మార్కులు సాధించగా , ఇంగ్లీష్ లో 97 మార్కులు వచ్చాయి. పునర్మూల్యాంకన అనంతరం ఇంగ్లీష్ పేపర్‌లో 100 మార్కుల ద్వారా విద్యార్థిని 599 మార్కులతో రాష్ట్ర రెండవ ర్యాంకర్గా నిలవటం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. అనంతరం విద్యార్థినికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం డాక్టర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ ఏ.మధు చంద్రుడు, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలపై ఆపస్ హెల్ప్ డెస్క్

హెల్ప్ డెస్క్ ప్రారంభిస్తున్న ఆపస్ సభ్యులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : సాధారణ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటంలో ఎల్లప్పుడూ ముందుండే ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) జరగబోవు బదిలీలకు సంబంధించి హెల్ప్ డెస్క్‌ను పుత్తూరులో ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంఘం నాయకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బదిలీలకు సంబంధించి ఉపాధ్యాయులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, ఆన్లైన్లో ఎదుర్కొంటున్న సమస్యలను హెల్ప్ డెస్క్ ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆపస్ నాయకులు తెలిపారు. హెల్ప్ డెస్క్‌లో ఆపస్ గౌరవ అధ్యక్షులు మేకల సుబ్రమణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు దొరస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, నాయకులు చక్రపాణి, గురప్ప, మాండవ్య మొదలయిన వారు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఎనర్జీ డ్రింక్ మిక్స్‌కు అనుష్క శర్మతో క్యాంపెయిన్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : శక్తి, రోగనిరోధక శక్తి, హైడ్రేషన్‌కు మద్దతుగా విటమిన్లు, ఖనిజాలతో కూడిన రుచికరమైన ఎఫెర్వెసెంట్ ఎనర్జీ డ్రింక్ మిక్స్ సెంట్రమ్ రీఛార్జ్ విడుదలకు బాలీవుడ్ నటి బ్రాండ్ అంబాసిడర్ అనుష్క శర్మతో సమగ్ర మల్టీమీడియా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి అతిష్ నేగి తెలిపారు. సమగ్ర మల్టీ విటమిన్‌లతో ప్రజాదరణ పొందిన సెంట్రమ్, నేడు పోటీతో కూడిన ఎనర్జీ డ్రింక్ మిక్స్ విభాగంలోకి సెంట్రమ్ రీఛార్జ్ విడుదలతో, దాని ఉత్పత్తి శ్రేణిని విస్తరించించామని తెలిపారు. ఈ వినూత్న ఉత్పత్తిని వినియోగదారులు రోజువారీ కార్యకలాపాల సమయంలో శరీరానికి అవసరమైన కోల్పోయిన విటమిన్లు, ఖనిజాలను తిరిగి భర్తీ చేసేందుకు వీలుగా తయారు చేశారని తెలిపారు. ఇది శక్తిని, రోగనిరోధక శక్తిని, శరీరానికి కావలసిన నీటిని అందించేందుకు తోడ్పడుతుందన్నారు. చాలా మంది ఎలక్ట్రోలైట్ నష్టం గురించి మాట్లాడుతుంటారని, కానీ వాస్తవం ఏమిటంటే, శరీరం నిత్యం విటమిన్లు, ఖనిజాలను కూడా కోల్పోతుందని, దీంతో అలసిపోతామని తెలిపారు. ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. కానీ, విటమిన్లను, ఖనిజాలను తిరిగి నింపాల్సిన అవసరం కూడా ఉందన్నారు. దీనిలో ఎటువంటి చక్కెర లేదని, ఇది వినియోగదారులకు పోషకమైన ఎంపికగా ఉంటుందన్నారు. దీన్ని ఘనంగా విడుదల చేసేందుకు, బాలీవుడ్ నటి, బ్రాండ్ అంబాసిడర్ అనుష్క శర్మతో కలిసి సమగ్ర మల్టీమీడియా క్యాంపెయిన్‌ను సెంట్రమ్ అభివృద్ధి చేసిందని వెల్లడించారు. ఈ క్యాంపెయిన్ డిజిటల్, ఆఫ్లైన్, యాక్టివేషన్స్, స్పోర్ట్స్, ఫిట్‌నెస్ యాక్టివేషన్స్ మొదలైన విభిన్న శ్రేణి ప్లాట్‌ఫామ్‌లను, ఛానెళ్లను కలిగి ఉంటుంది. సెంట్రమ్ రీఛార్జ్ ఆరెంజ్ ఫ్లేవర్‌లో అందుబాటులో ఉంటుంది. భారతదేశం వ్యాప్తంగా, సమీపంలోని ఫార్మసీలు, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్‌లు, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో రూ.10 ధరతో (5గ్రా) అందుబాటులో ఉంటుంది. వినియోగదారులు దీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధి హామీతో కూలీలు అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: కూలీలు ఉపాధి హామీ పనుల ద్వారా అభివృద్ధి చెందాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ పేర్కొన్నారు. మండలంలోని నీర్పాకోట పంచాయతీలో శనివారం ఉపాధి హామీ కూలీలతో ఎంపీడీవో మాట్లాడుతూ 10 మంది కూలీలు గ్రూప్‌గా ఏర్పడి, పని విభజన చేసుకోవాలని, రోజూ వారి కొలతల ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందవచ్చన్నారు. బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం ఫాండ్‌లు తవ్వి వర్షపు నీటినితో భూగర్భ జలాలను పెంపొందించాలని సూచించారు. రైతులకు ఆరుతడి పంటలు పళ్ళ, పూల తోటల సాగు వివరాలు, ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. ఎరువుల ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మద్యం దుకాణాలు సమయ పాలన పాటించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : మద్యం దుకాణాలు సమయపాలన పాటించాలని తిరుపతి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్నిడెంట్ నాగ మల్లేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి గూడూరు పట్టణం, చిల్లకూరు పరిధిలోని మద్యం దుకాణాలను ఆయన పరిశీలించారు. మద్యం దుకాణాల చుట్టూ పక్కల మద్యం ఎవరూ సేవించరాదని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపడతామన్నారు. ఆయన వెంట గూడూరు ఏ.ఈ.ఎస్ ఊహ సిరి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాణిజ్య శాస్త్రంలో ధనుంజయులుకు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి అరవం ధనుంజయులుకు డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేసినట్లు సిఈ బి.రాజమాణిక్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాణిజ్య శాస్త్ర విభాగం ఆచార్య కె. జయచంద్రరెడ్డి పర్యవేక్షణలో "పర్ఫామెన్స్ ఎవాల్యుయేషన్ ఆఫ్ సెలెక్ట్ బీఎస్సీ లిస్టెడ్ సిమెంట్ కంపెనీస్ ఇన్ ఇండియా" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వివరించారు. ఇందుకుగాను ఆయనకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు వెల్లడించారు. ధనుంజయులు పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలు ప్రచురించారు. ఈ సందర్భంగా వాణిజ్యశాస్త్ర విభాగ ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు ధనంజయులుకు అభినందనలు తెలిపారు.

బీసీలకు న్యాయం చేయండి

సిమ్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్‌వి కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న పర్చూరు నారాయణ గౌడ్

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ సిమ్స్ వైస్ ఛాన్సర్ డాక్టర్ ఆర్‌వి కుమార్‌ని కలిసి స్విమ్స్‌లో రిజిస్ట్రార్, డీన్ తదితర పదవులలో బీసీలను నియమించాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ రాయలసీమకే తలమానికమై, నిత్యం వందలాదిమంది రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్న సిమ్స్ భారతదేశంలోని విశిష్టమైన గుర్తింపు కలిగి ఉన్నదన్నారు. కానీ కీలకమైన పరిపాలన పదవులలో బీసీలు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. త్వరలో నియమించబోయే కీలకమైన పరిపాలన పదవుల్లో అర్హులైన బీసీలు నియమించి సామాజిక న్యాయానికి పాటుపడాలని ఉద్యోగాల నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ విధానం పాటిస్తూ పారదర్శకతకు పెద్దపేట వేయాలని సూచించారు.

సిఎంఆర్ఎఫ్ నిధుల చెక్ పంపిణీ

బాధితులకు చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: సీఎం సహాయ నిధి చెక్కును బాధితునికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం తన కార్యాలయంలో అందించారు. ఐదవ డివిజన్ పరిధిలోని మారుతీనగర్‌కు చెందిన మోహన్ కృష్ణా లివర్ ట్రాన్స్ ఫ్లాంటేషన్ చేయించుకున్నారు. మధ్యతరగతికి చెందిన మోహన్ కృష్ణా అంత ఆర్థిక భారం మోయలేక సిఎంఆర్ఎఫ్‌కు ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకోగా ఏడు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో జనసేన ఐదవ డివిజన్ అధ్యక్షులు పురుసోత్తం తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే టిడిపి లక్ష్యం

ఎమ్మెల్యేకు తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందిస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి - నాయుడుపేట: గిరిజన సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం అనేక పథకాలతో ఇవ్వడంతోపాటు, వారి సంక్షేమే లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. నాయుడుపేట, మండల అభివృద్ధి కార్యాలయంలోని వెలుగు కార్యాలయంలో బాల జ్యోతి రూరల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమంపై ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గిరిజనుల అవగాహన సదస్సుల్లో ఆమె మాట్లాడుతూ సీఎం మహిళల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని, వారి అభివృద్ధికి వివిధ పథకాలు, బ్యాంక్ రుణాలు, ఉచిత గ్యాస్ అమలు చేశారని తెలిపారు. తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలు అతి త్వరలో అమలవుతాయన్నారు. ఈ కార్యక్రమానికి గిరిజనులు భారీ సంఖ్యలో హాజరై వారి సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మాజీ జెడ్పిటిసి పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి, నాయుడుపేట తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీవో కే.సురేష్ బాబు, ఐసిడిఎస్ అధికారి ఉమ మహేశ్వరి, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఉచితంగా కృత్రిమ అవయవాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వికలాంగులకు కృత్రిమ జైపూర్ అవయవాలను ఉచితంగా అందజేస్తున్నట్లు లక్కీస్ చారిటబుల్ ట్రస్ట్ వారు పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ సాయిరాం శనివారం విలేకరులతో మాట్లాడుతూ పుట్టుకతో గాని, ప్రమాదంలో గాని అవయవాలను కోల్పోయిన వికలాంగులకు ట్రస్ట్ తరపున ఉచితంగా జైపూర్ కృత్రిమ అవయవాలు అమర్చుతామన్నారు. వివరాలకు ట్రస్ట్ ప్రతినిధి వంశిని 7729044987 నెంబర్‌కు సంప్రదించి, పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

పోటాపోటీగా సిపిఎల్ సీజన్ వన్

ఆదిత్య లెవన్స్ పై రాయల్ చాలెంజ్ విజయం

ం- తిరుపతి సిటీ : ఎస్వీ యూనివర్సిటీ తారకరామా స్టేడియంలో చిత్తూరు ప్రీమియర్ లీగ్ (సిపిఎల్) మ్యాచ్‌లు పోటాపోటీగా జరుగుతున్నాయి. సిపిఎల్ సీజన్-1లో భాగంగా శనివారం ఉదయం రాయల్ చాలెంజ్ తిరుచానూరు వర్సెస్ ఆదిత్య లెవన్స్ జట్లు పోటీపడ్డాయి. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆదిత్య లెవన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేసింది. బ్యాటింగ్లో అభిషేక్ 57 బంతుల్లో 8ఫోర్లు, 6 సిక్సర్లతో 91 పరుగులు చేసారు. 173 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజ్ తిరుచానూరు జట్టు 18.1 ఓవర్లలో 175/5 పరుగులు చేసి విజయం సాధించింది. బ్యాటింగ్‌లో ఓపెనింగ్ బ్యాట్స్మెన్ శశాంక్ శ్రీనివాస్ కేవలం 19 బంతుల్లో 5 సిక్సులు,5 ఫోర్లతో 56 పరుగులు చేసి జట్టుకు శుభారంభం అందించారు.మరో ఓపెనగా దిగిన కెప్టెన్ జ్ఞానేశ్వర్ 10 ఫోర్లతో56 (46) పరుగులతో రాణించారు.ఓపెనర్స్ ఇద్దరు విజృంభించి ఆడడంతో రాయల్ చాలెంజ్ జట్టు ఆదిత్య జట్టుపై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కేవలం 19 బంతుల్లో 56 పరుగులు చేసిన శశాంక్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కైవసం చేసుకున్నారు.

స్పోర్టర్ వారియర్స్‌పై హైపీరియన్ జట్టు విజయం

మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ లో హైపిరియన్ జట్టు స్పోర్టర్ వారియర్స్ జట్టుపై 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన స్పోర్టర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో మీనా రాహుల్ 42, మనోజ్ సాయి 41 పరుగులతో రాణించారు. బౌలింగ్ లో మహమ్మద్, సయ్యద్ అఖిల్ రెండు వికెట్లు తీసుకున్నారు. 172 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన హైపిరియన్ జట్టు కేవలం 15.5 ఓవర్లలో 173/4 పరుగులతో విజయం సాధించింది. బ్యాటింగ్‌లో తేజ రెడ్డి 40(25), హర్ష రెడ్డి 54(29) పరుగులతో రాణించారు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కైవసం చేసుకున్న హర్షా రెడ్డికి సిడిసిఏ ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెడిగో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సాజిత్ దంపతులు, సిడిసిఏ ఉపాధ్యక్షులు మురళి యాదవ్‌లు జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) తో కలిసి తదితరులు నగదు, మెమొంటోను అందజేశారు.

హర్షా రెడ్డికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేస్తున్న డాక్టర్ సాజిత్, మురళి యాదవ్ తదితరులు

నేడు సిపిఎల్-1లో తలపడనున్న జట్లు

సిపిఎల్ సీజన్ వన్‌లో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు స్పార్టన్ వారియర్స్ వర్సెస్ రాయల్ చాలెంజ్ తిరుచానూరు జట్లు తలపడనున్నాయి. మధ్యాహ్నం 1గంటకు జరిగే మ్యాచ్‌లో పాయ్ వైస్రాయ్, ఆదిత్య లెవన్స్ జట్లు తలపడతాయి.

నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ స్థాయిలో 2025-2026 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో 11వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ఫలితాల్లో విశ్వం విద్యార్థులు ఆర్.మనీషా, కే.ముని రూపేష్, ఏ.సంతోష్ పరాశర్, ఎన్.లాస్య చరిత, జే.పూర్ణ సాయి రెడ్డి, రామ్ తేజ, హరిత, లోకేశ్వరి, భావన, కావ్య సీట్లు సాధించి విజయభేరి మోగించారు. వీరితో పాటు 6వ మరియు 9వ తరగతి ఫలితాల్లో విక్రమ్, గోపిక, జీవన్ సాయి రెడ్డి, శరత్ చంద్ర, నవదీప్ యాదవ్, జాహ్నవి, జస్వంత్, మిథున్ మిహాల్, నితీష్ సాయి, సోహిని, అబ్యూదయి, సోహిత్ తదితరులతో పాటు మొత్తం 47 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డా.యన్.విశ్వనాథ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి, కరస్పాండెంట్ యన్.తులసీవిశ్వనాథ్‌లు విద్యార్థులను అభినందించారు.

మధుసూదన్ మృతికి మాజీ ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పొయ్య మాజీ సర్పంచ్ పార్వతమ్మ కుమారుడు, వైసీపీ కార్యకర్త డాక్టర్ మధుసూదన్ రావు మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నివాళి అర్పించారు. పార్వతమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వడివేలు మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ కౌన్సిలర్ సుప్రజ భర్త, టీడీపీ సీనియర్ నేత సెంజిగరం వడివేలు మృతి పార్టీకి తీరని లోటని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. వడివేలు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం వడివేలు మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి అర్పించారు. సుప్రజను ఓదార్చారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచార రథాలు ప్రారంభించిన పీడీ శోభన్ బాబు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం ఎస్బివై, పిఎం జెజెబివై, కిశోరి బాలిక యోజన, ముద్ర యోజన, ప్రధానమంత్రి ఆయుష్మాన్ యోజన, పీఎం కిసాన్ యోజన, పీఎం ఈ శ్రమ్, తల్లికి వందనం, దీపం 2.0 పథకాలను సంబంధించి ప్రజలకు విరివిగా తెలియాలనే ఉద్దేశంతో ప్రచార రథాలను ప్రారంభించినట్లు డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు తెలిపారు. శనివారం తిరుపతి నగర పరిధిలోని రాస్ (రాష్ట్రీయ సేవా సమితి) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు పాల్గొన్నారు.

మా భూమి విషయంలో న్యాయం చేయండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): 1981లో సుబ్రహ్మణ్యంరాజు వద్ద నుండి తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ఉపాధ్యాయ నగర్‌లో 12.05 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నామని, 2005లో తాము ఇదే స్థలాన్ని కొన్నామంటూ కొందరు క్రైస్తవ సామాజిక వర్గానికి చెందిన వారు యువకులను వెంటపెట్టుకుని దౌర్జన్యానికి పాల్పడుతున్నారని స్థల యజమాని ఆర్. సంపూర్ణమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏడాది క్రితం ఇదే మా స్థలానికి సంబంధించి ఇలాంటి గొడవలు చేస్తే అప్పట్లో అఖిలపక్ష పార్టీల నాయకులు తమకు అండగా ఉండి మా స్థలాన్ని మాకు స్వాధీనం అయ్యేలా అండగా నిలబడ్డారన్నారు. మళ్లీ 22వ తేదీన ఉదయం 30 మంది యువకులను వెంటబెట్టుకుని హేమ హెప్సివా, జోలి హెలీనా, లీనా వింధ్య, జాన్ పాలస్తిన అనేవారు మేము నిర్మించుకున్న మూడు షెడ్లలో రెండింటిని దౌర్జన్యంగా నేలమట్టం చేసి, మా వస్తువులను ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు సమాచారం ఇచ్చినా స్పందించలేదన్నారు. శనివారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. తన అల్లుడు సుకుమార్ రాజును అక్రమంగా అరెస్టు చేసి జైలు పాలు చేశారన్నారు. తమ స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించిన వారి నుండి తమకు ప్రాణహాని ఉందని, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకొని స్థలాన్ని తమకు స్వాధీన పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంపూర్ణమ్మ కుమార్తె నీరజ, పరమానంద పాల్గొన్నారు.

సాగు నీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం ఎందుకు?

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న మాంగాటి గోపాల్ రెడ్డి తదితరులు

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): రాయలసీమ ప్రాంత ప్రజల సాగు, తాగునీటి అవసరాలకు నిర్దేశించిన ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయకుండా ప్రభుత్వాలు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాయని రైతు సంఘాల నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంగమేశ్వరం వద్ద ఈ నెల 31న బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన సాగునీటి ప్రాజెక్టులకు గడిచిన ప్రభుత్వాలు వారి స్వార్థపూరిత ఆలోచనల కారణంగా నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. విభజన చట్టంలో తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగిరి, వెలుగొండ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రాబోయే రోజుల్లో రాయలసీమ ప్రాంతం తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం సమంజసమైన డిమాండ్ సాధనకై ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ బహిరంగ సభకు రాయలసీమలోని మేధావులు, యువత, ప్రజలు, పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో శివశంకర్ రాజు, మల్లికార్జున్, ప్రహ్లాద్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా నందీశ్వరుడి ప్రదోష పూజ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు, కార్వేటి నగరం రోడ్డులో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివ ఆలయంలో శనివారం ప్రదోషకాల పూజలు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ప్రదోష నందీశ్వరుడికి అభిషేకం, అనంతరం ఏకకాలంలో శివుడికి, నందికి హారతి ఇచ్చారు. నందిపార్వతుల ఉత్సవ విగ్రహాలను, ఆలయ ప్రాంగణంలో శివనామ స్మరణతో ఊరేగించారు. ఉభయ దారులుగా పుత్తూరు పట్టణానికి చెందిన హరినాథ్ బాబా జ్యువెలర్స్ కరుణాకర్ దంపతులు వ్యవహరించారు. అర్చకులు మురళి గురుకుల్ నందీశ్వరునికి, ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Boligila Sudhakar, R/o D.No: 1-208, Settipalli Village & Post, Tirupathi Urban, Tirupathi Dist., A.P. - 517506. I have Changed my Name to **BOLIGALA SUDHAKAR (New Name).** Henceforth I will be Known as **BOLIGALA SUDHAKAR.**